Tel Tel - 20684

మన

ప్రజా అక్షరం

ప్రతి అక్షరం... ప్రజల పక్షం...

TELUGU DAILY NEWS PAPER

తెలుగు దినపత్రిక

సంపుటి : 3 సంచిక : 214

బుధవారం అక్టోబర్ 07 2026 - పేజీలు - 8

PUBLISHED FROM HYDERABAD RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, VIJAYAVADA, VISHAKAPATNAM, TIRUPATHI





ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలని ఇండియా బ్లాక్ డిమాండ్

న్యూఢిల్లీ,అక్టోబర్ 6 : 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి', 'సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించాలి' అని డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు ఢిల్లీలో భారీ నిరసన చేపట్టారు. పార్లమెంట్‌లోని మకర్‌ద్వార్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం

మిగతా2లో...

ఎర్రవల్లిలో 45 ఎకరాలు

ఏమయ్యాయి?

- భూములపై సమగ్ర సర్వేకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు



హైదరాబాద్, అక్టోబర్ 6 : సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల పరిధిలోని భూములపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రవల్లి గ్రామంలోని సర్వే నంబర్ 325లో భూముల వివరాల్లో భారీ వ్యత్యాసం ఉన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు.రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 325లో మొత్తం 388 ఎకరాల భూమి ఉండాల్సి ఉండగా, ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో 343 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు

మిగతా2లో...



రవాణా రంగానికి సమగ్ర ప్రణాళిక

ఐటీఎల్‌పీ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ,అక్టోబర్ 6 : రవాణా, లాజిస్టిక్స్ రంగాల్లో పరిశోధన, ప్రణాళిక, ప్రాజెక్టుల పరిశీలన, పర్యవేక్షణ కోసం ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ లాజిస్టిక్స్ అథారిటీ (ఐటీఎల్‌పీ) ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మిగతా2లో...

డ్రగ్స్ రహిత దేశమే లక్ష్యం

● 2029 నాటికి డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణం ● అంతకంటే ముందే తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మారుస్తాం : గవర్నర్ శివప్రతాప్ శుక్లా



మెదక్, అక్టోబర్ 6 : 2029 నాటికి డ్రగ్స్ రహిత భారతదేశాన్ని నిర్మించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. దేశవ్యాప్తంగా డ్రగ్స్ వినియోగం, దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. మెదక్‌లో పర్యటించిన గవర్నర్ 'నషాముక్త్ భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రగ్స్‌పై అవగాహన సందేశంతో రూపొందించిన పోస్టర్‌ను విడుదల చేశారు.మెదక్ కలెక్టరేట్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో గవర్నర్ మాట్లాడుతూ.. 2029 కంటే ముందుగానే తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు

మిగతా2లో...



సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఆపరేశ్ కుమార్

- తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న ఆయన బాధ్యతల స్వీకరణ

న్యూఢిల్లీ,అక్టోబర్ 6 : తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ ఆపరేశ్ కుమార్ సింగ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయించారు. తాజా నియామకాలతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 37కి చేరింది.జస్టిస్ ఆపరేశ్ కుమార్ సింగ్ 2012లో జార్ఖండ్ హైకోర్టు

మిగతా2లో...

శ్రీశైలం శరన్నవరాత్రులకు చంద్రబాబుకు ఆహ్వానం

అక్టోబర్ 11 నుంచి 20 వరకు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



అమరావతి,అక్టోబర్ 6 : ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని దేవస్థానం అధికారులు, పాలక మండలి సభ్యులు ఆహ్వానించారు. అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు పది రోజులపాటు ఉత్సవాలను వైభవంగా నిర్వహిం చేందుకు దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది.మంగళవారం ఉండవల్లి లోని సీఎం క్యాంపు కార్యాలయంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, ఆలయ పాలక మండలి చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, ఈవో ఎం. శ్రీనివాసరావు, వేద పండితులు చంద్రబాబును కలిసి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు సీఎంకు వేదాశీర్వచనం అందించారు. అధికారులు స్వామి, అమ్మవార్ల చిత్రపటంతో పాటు

మిగతా2లో...



విద్యుత్ చార్జీలు పెంచొద్దు

రూ.5,420 కోట్ల ట్రూఅప్ చార్జీలను ప్రభుత్వమే భరించాలి

లేదంటే మరో ప్రజా ఉద్యమం : హరీశ్‌రావు

హైదరాబాద్,అక్టోబర్ 6 : విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి. హరీశ్‌రావు డిమాండ్ చేశారు. దసరా, దీపావళి పండగల వేళ ప్రజలకు ఉపశమనం కల్పించాల్సిన ప్రభుత్వం, విద్యుత్ బిల్లుల ద్వారా అదనపు భారం మోపొద్దని కోరారు. చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే మరో ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు.మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఒకవైపు కరెంట్ కోతలు, మరోవైపు పెరుగుతున్న విద్యుత్ బిల్లులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

మిగతా2లో...

8 వేల మెగావాట్ల అదనపు విద్యుత్ భారం

అయినా కోతలు లేకుండా సరఫరా చేస్తున్నాం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

పులిచింతలలో జల విద్యుదుత్పత్తి 70 శాతం తగ్గింది : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



చింతలపాలెం,అక్టోబర్ 6 : రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరగడంతో అదనంగా 8 వేల మెగావాట్ల భారం ఏర్పడిందని, అయిన ప్పటికీ ప్రజలకు ఎక్కడా కోతలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలోని పులిచింతల ప్రాజెక్టు వద్ద జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని మంగళవారం భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కు మార్‌రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుదుత్పత్తి సామర్థ్యం, ఇప్పటివరకు జరిగిన ఉత్పత్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నా రు. యూనిట్ నియంత్రణ గదిని పరిశీలించి, అధికారులు ఏర్పాటు చేసిన ప్రజెంటేషన్‌ను వీక్షించారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని జలవిద్యుత్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో విద్యుదుత్పత్తికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

మిగతా2లో...



చలో లోక్‌భవన్ ర్యాలీకి తరలిరండి

- 8న హైదరాబాద్‌లో ఇండియా కూటమి భారీ ప్రదర్శన

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్

హైదరాబాద్,అక్టోబర్ 6 : ఓట్ల సవరణ ప్రక్రియలో కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న నిర్వహించనున్న 'చలో లోక్‌భవన్' ర్యాలీకి పెద్ద ఎత్తున తరలిరావాలని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 'సేవ్ డెమోక్రసీ' పేరుతో ఇండియా కూటమి ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ నెల 8న ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు భారీ ప్రదర్శన, అనంతరం సభ నిర్వహించనున్నట్లు మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. కార్యక్రమంలో

మిగతా2లో...

ప్రజా అక్షర న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

రవాణా రంగానికి సమగ్ర ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఐటీఎల్‌పీ జాతీయ స్థాయిలో రవాణా, లాజిస్టిక్స్ రంగాల సమగ్ర ప్రణాళికకు కేంద్ర సంస్థగా పనిచేయనుంది. రోడ్లు, రైల్వేలు, నౌకాశ్రయాలు, షిప్పింగ్, పౌర విమానయానం, అంతర్గత జలరవాణా, తీరప్రాంత రవాణా, పట్టణ రవాణా తదితర రంగాలను అనుసంధానిస్తూ పదేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలానికి జాతీయ రవాణా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించనుంది.

భారీ ప్రాజెక్టులపై పర్యవేక్షణ కేంద్ర ప్రభుత్వం చేపట్టే రూ.500 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వ్యయంతో కూడిన మౌలిక వసతుల ప్రాజెక్టులకు ఐటీఎల్‌పీ సాంకేతిక పరిశీలన నిర్వహించనుంది. ప్రాజెక్టుల అమలు సమయంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు సమన్వయం చేయడంతో పాటు, పనులు పూర్తైన తర్వాత వాటి ప్రభావాన్ని కూడా అంచనా వేయనుంది. రవాణా, లాజిస్టిక్స్‌కు సంబంధించిన వివిధ సమాచారాన్ని ఒకే వేదికపైకి తీసుకొచ్చేందుకు జాతీయ రవాణా డేటా రిపాజిటరీని ఏర్పాటు చేయనున్నారు. జీఎస్‌టీఎన్ ఈ-వే బిల్లులు, ఫాస్టాగ్, వాహన్, జీపీఎస్ ఆధారిత వ్యవస్థలు, పట్టణ ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థల నుంచి సమాచారాన్ని సమీకరించి రవాణా ప్రణాళికలు, సరకు రవాణా మార్గాల విశ్లేషణకు వినియోగించనున్నారు.జాతీయ లాజిస్టిక్స్ విధానం-2022ను సమీక్షించడం, అవసరమైన మార్పులకు సూచనలు ఇవ్వడం, లాజిస్టిక్స్ రంగంలో శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం కూడా ఐటీఎల్‌పీ బాధ్యతల్లో ఉండనున్నాయి. రవాణా వ్యవస్థను మరింత సమర్థవం తంగా మార్చడం, మల్టీమోడల్ అనుసంధానాన్ని బలోపేతం చేయడం, మౌలిక వసతుల సామర్థ్యాన్ని పెంచడం దీని ప్రధాన లక్ష్యాలుగా కేంద్రం పేర్కొంది.

8 వేల మెగావాట్ల అదనపు విద్యుత్ భారం

(మొదటి పేజీ తరువాయి)

గతంలో ఇదే సమయంలో రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 15 వేల మెగావాట్లుగా ఉండేదని, ప్రస్తుతం అది దాదాపు 20 వేల మెగావాట్లకు చేరిందని చెప్పారు. ఒకవైపు విద్యుత్ డిమాండ్ భారీగా పెరగడం, మరోవైపు జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గడం వల్ల విద్యుత్ రంగంపై అదనపు భారం పడిందన్నారు. **4 వేల మెగావాట్లు తగ్గిన జలవిద్యుత్**వర్షాభావ పరిస్థితుల కారణంగా నదులు, ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తగ్గడంతో జలవిద్యుత్ ఉత్పత్తి సుమారు 4 వేల మెగావాట్లు తగ్గిందని భట్టి విక్రమార్క వివరించారు. జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గినప్పటికీ పెరిగిన డిమాండ్‌ను ఇతర మార్గాల ద్వారా భర్తీ చేస్తూ రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని చెప్పారు. మొత్తంగా 8 వేల మెగావాట్ల అదనపు భారం ఏర్పడినప్పటికీ ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థలు సమర్థంగా పనిచేస్తూ నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగిస్తున్నాయని తెలిపారు.రాబోయే రోజుల్లో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోతే నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని భట్టి పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ముఖ్యంగా మనుషులు, పశువులు, పక్షుల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటిని పొదుపుగా వినియోగించాలని కోరారు. విద్యుత్ రంగంలో నిరంతరం శ్రమిస్తున్న జెన్‌కో సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు.**పులిచింతలలో 70 శాతం తగ్గిన ఉత్పత్తి** పులిచింతల ప్రాజెక్టుకు 120 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యం ఉందని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సాధారణ పరిస్థితుల్లో ప్రతి ఏడాది సుమారు 4 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి కావాల్సి ఉంటుందని, అయితే ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా జలవిద్యుదుత్పత్తి 70 శాతం వరకు తగ్గిందని వివరించారు. నీటి లభ్యత తగ్గడం విద్యుదుత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు.ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులకు పూర్తిస్థాయిలో ఉద్యోగాలు కల్పిస్తామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. గతంలో పలు కారణాలతో తొలగించిన కాంట్రాక్టు సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకుని, వారిని క్రమబద్ధీకరిస్తామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల్లో సామాజిక న్యాయం, అభివృద్ధి కోసం సామాజిక అభివృద్ధి నిధుల కింద నిధులు మంజూరు చేసేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అంగీకరించారు. **రూ.9.6 కోట్లతో సామాజిక పంటశాల** మునగాల మండలం ఎస్ఎం పేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం రూ.9.6 కోట్లతో నిర్మించనున్న కేంద్రీకృత సామాజిక వంటశాలకు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి శంకుస్థాపన చేశారు. ఈ వంటశాల ద్వారా 1,020 పాఠశాలల్లోని దాదాపు 60 వేల మంది విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసిన వేడి అల్పాహారం అందించనున్నట్లు తెలిపారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయాన్నే అల్పాహారం అందించే కార్యక్రమంలో భాగంగా కేంద్రీకృత వంటశాలల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. అలాగే గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో రూ.200 కోట్లతో నిర్మిస్తున్న సమీకృత గురుకుల పాఠశాల పనులను కూడా ఉప ముఖ్యమంత్రి, మంత్రి పరిశీలించారు. కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్, ఎస్పీ నరసింహ, పులిచింతల జెన్‌కో ఎస్ఈ దేశ్య నాయక్, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కరువు పరిస్థితులపై నివేదిక ఇవ్వండి

320 మండలాల్లో ఎల్‌నినో ప్రభావం

12 ప్రామాణికాలతో మండలాల గుర్తింపు : సీఎస్ సంజయ్ జాజు



హైదరాబాద్,అక్టోబర్ 6 : ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఏర్పడిన కరువు పరిస్థితులపై సమగ్ర నివేదికను వెంటనే సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్రంలోని 18 జిల్లాల్లో 320 మండలాల్లో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు అధికారులు సీఎస్‌కు వివరించారు. కరువు పరిస్థితులపై ప్రణాళిక, రెవెన్యూ, భూగర్భజల వనరులు, వ్యవసాయం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా తదితర శాఖల నుంచి సమగ్ర వివరాలను సేకరించాలని సంజయ్ జాజు సూచించారు. నిబంధనల ప్రకారం కరువు ప్రభావిత మండలాలను గుర్తించే ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు.జూన్ నుంచి సెప్టెంబర్ వరకు కొనసాగిన నైరుతి రుతుపవనాల కాలంలో నమోదైన వర్షపాతంతో పాటు మొత్తం 12 ప్రామాణిక అంశాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర కరువు నివేదిక రూపొందించాలని సీఎస్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా కరువు ప్రభావిత మండలాలను ప్రకటించే ప్రక్రియను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.కరువు పరిస్థితులకు సంబంధించిన పూర్తి స్థాయి నివేదికను ఈ నెలాఖరులోగా సిద్ధం చేయాలని సంజయ్ జాజు స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో, ఆ సమావేశానికి అవసరమైన అన్ని వివరాలతో కూడిన సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని అధికారులను కోరారు. సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, విపత్తుల నిర్వహణ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, కార్యదర్శులు దాసరి హరిచందన, గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

చలో లోక్‌భవన్ ర్యాలీకి తరలిరండి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్‌తో పాటు ఇండియా కూటమికి చెందిన వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు. ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై విపక్షాలు లేవనెత్తుతున్న అభ్యంతరాల నేపథ్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఇండియా కూటమి నేతలు తెలిపారు.

క్రిశాంక్ అరెస్టుపై కెటీఆర్ ఆగ్రహం



ఆధారాలతో ప్రశ్నిస్తే జైలుకు పంపుతారా?

రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు

హైదరాబాద్,అక్టోబర్ 6 : బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ అరెస్టుపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు తీవ్రంగా స్పందించారు. అనుముల కుటుంబా నికి సంబంధించిన అవినీతి ఆరోపణలపై ఆధారాలతో ప్రశ్నించినందుకే క్రిశాంక్‌ను అక్రమంగా అరెస్టు చేయించారని కెటీఆర్ ఆరోపించారు. ఎవరిపై పడితే వారిపై నిరాధార ఆరోపణలు చేసే వారికి ఒక న్యాయం, ఆధారాలతో ప్రశ్నించే ప్రతిపక్ష నేతలకు మరో న్యాయమా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కూడా కెటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం గురించి ఢిల్లీలో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ తెలంగాణలో జరుగుతున్న పరిణామాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ద్వారా అప్రజాస్వామిక పాలన కొనసా గుతోందని ఆయన ఆరోపించారు. పార్టీ ఫిరాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని విమర్శించారు.ఇదిలా ఉండగా, మన్నె క్రిశాంక్‌ను మంగళవారం గోపాలపురం పోలీసు లు అరెస్టు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబంపై ఆరోపణలతో కూడిన బ్యానర్లు, ప్రచార సామగ్రి ఏర్పాటు చేశారన్న ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. అరెస్టు అనంతరం క్రిశాంక్‌ను వైద్య పరీక్షల కోసం గాంధీ ఆసుపత్రికి తరలించి, అనంతరం కోర్టులో హాజరుపరిచారు.కాగా, క్రిశాంక్ అరెస్టుకు సంబంధించిన రిమాండ్ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించడంతో ఆయనకు ఊరట లభించింది. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, ప్రతిపక్ష నేతలను ప్రశ్నించినందుకు కేసులు, అరెస్టులతో అణచివేయడం సరికాదని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

(మొదటి పేజీ తరువాయి)

వరకు మార్చ్ నిర్వహించారు. 'ఓట్ చోర్.. గద్దీ చోడ్' అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు.ఈ మార్చ్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, సీపీఐ(ఎం) నేతలు అమ్రారామ్, జాన్ బ్రిట్టాస్, ఎస్పీ నేత అఖిలేశ్ యాదవ్, టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ, ఎన్‌సీపీ ఎంపీ సుప్రియా సూలే, ప్రియాంక గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఆకాశవాణి భవన్ సమీపంలో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి మార్చ్‌ను అడ్డుకున్నారు. దీంతో ఎంపీలు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. బారికేడ్లు దాటి ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో పలువురు ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొందరిని ఈడ్చుకెళ్లి పోలీసు వాహనాల్లోకి ఎక్కించారని ప్రతిపక్ష నేతలు ఆరోపించారు. సీపీఐ(ఎం) ఎంపీ ఎ.ఎ. రహీం గాయపడినట్టు ఆ పార్టీ నేతలు తెలిపారు. **ఓటు హక్కును కాపాడాలి**'ఎస్ఐఆర్' పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారని ఇండియా బ్లాక్ నేతలు ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని, తొలగించిన ఓట్లను తిరిగి చేర్చాలని డిమాండ్ చేశారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని లేదా ఆయనను పదవి నుంచి తొలగించాలని కోరారు.సీపీఐ(ఎం) నేత జాన్ బ్రిట్టాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. సీఈసీ విశ్వసనీయతను కోల్పోయిందని విమర్శించారు. ఎంపీలను అడ్డుకోవడం ద్వారా ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు.రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఎన్నికల సంఘం కార్యాలయానికి కొద్దిదూరంలో ఉన్న తమను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఆందోళన నేపథ్యంలో ఢిల్లీలో భారీగా పోలీసులు, కేంద్ర భద్రతా బలగాలను మోహరించారు. పలు ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలను నియంత్రించారు. ఇండియా బ్లాక్ నేతలు మాత్రం తమ డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఆపరేశ్ కుమార్

(మొదటి పేజీ తరువాయి)

న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనంతరం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహించారు. 2025 జూలై 19న తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. తాజాగా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.
జస్టిస్ ఆపరేశ్ కుమార్ సింగ్‌తో పాటు గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సునీతా అగర్వాల్, ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ కూడా సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమితులయ్యారు.

శ్రీశైలం శరన్నవరాత్రులకు చంద్రబాబుకు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

తీర్థప్రసాదాలను అందజేశారు.శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భ్రమరాంబికా అమ్మవారు ప్రతిరోజూ ఒక్కో విశేష అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో దేవస్థానం చేపడుతున్న ఏర్పాట్లపై ముఖ్యమంత్రి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై కూడా వివరాలు తెలుసుకున్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే, ఆలయ చైర్మన్, ఈవో, వేద పండితులు రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆయన నివాసంలో కలిసి శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉత్సవాలకు హాజరుకావాలని లోకేష్‌ను కూడా వారు కోరారు.

ఎర్రవల్లిలో 45 ఎకరాలు ఏమయ్యాయి?

(మొదటి పేజీ తరువాయి)

గుర్తించారు. దీంతో 45 ఎకరాల భూమి ఎక్కడికి వెళ్లిందో తేల్చాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాల్లో సమగ్ర సర్వే నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ చేయాలని సూచించారు.సర్వే నంబర్ 325 పరిధిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు చెందిన భూములు ఉన్న నేపథ్యంలో, సంబంధిత భూముల రెవెన్యూ రికార్డులు, ఇతర పత్రాలను సమర్పించాల్సిందిగా కేసీఆర్ కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.**అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు**సర్వే నంబర్ 325లో గుర్తించే భూమిని అర్హులైన స్థానిక పేద రైతులకు పంపిణీ చేయాలని సీఎం సూచించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, అన్ని మౌలిక వసతులతో 'తెలంగాణ అమరవీరుల కాలనీ' నిర్మించాలని ఆదేశించారు. ఈ కాలనీ నిర్మాణ బాధ్యతలను గృహ నిర్మాణ శాఖకు అప్పగించి, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పనులు పూర్తి చేయాలని సూచించారు.భూముల సరిహద్దులు, హక్కులు, రెవెన్యూ రికార్డులపై పూర్తి స్పష్టత వచ్చేలా సమగ్రంగా పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

విద్యుత్ చార్జీలు పెంచొద్దు

(మొదటి పేజీ తరువాయి)

ట్రూఅప్ చార్జీల పేరుతో రూ.5,420 కోట్ల భారాన్ని ప్రజలపై మోపాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు.ప్రజలు ఎల్‌నినో, ధరల పెరుగుదల, తాగునీటి సమస్యలు, విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వ విధానాల వల్ల సంక్షోభం ఏర్పడిందని ఆరోపించారు. గతంలో 201617 నుంచి 202122 వరకు రూ.12,718.40 కోట్ల ట్రూఅప్ చార్జీలను వినియోగదారులపై వేయాలని ఈఆర్‌సీ సూచించినప్పటికీ అప్పటి ప్రభుత్వం అంగీకరించలేదని గుర్తు చేశారు.విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ చేపట్టే ఉద్యమానికి సీపీఐ(ఎం), సీపీఐ కలిసి రావాలని హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే ప్రజా పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

డ్రగ్స్ రహిత దేశమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటున్నారని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణలో ఆశించిన ఫలితాలు సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై గ్రామస్థాయి నుంచి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని గవర్నర్ సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని, గ్రామగ్రామాన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కోరారు. ప్రజలు, ప్రభుత్వం, పోలీసులు, మీడియా సమష్టి సహకారంతోనే 'నషాముక్త్ భారత్' లక్ష్యాన్ని సాధించగలమని శివప్రతాప్ శుక్లా స్పష్టం చేశారు.కార్యక్రమానికి హాజరైన గవర్నర్‌కు మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ రఘునందన్‌రావు స్వాగతం పలికారు. అనంతరం స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను గవర్నర్ సందర్శించారు.

ప్రజా అక్షర న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

ప్రజాధనం కుల్లా ఉపాధి హామీ మొక్కల సంరక్షణ నిల్

- రోడ్ల పక్కన నిలువుగా ఎండిపోతున్న చెట్లు





నర్వ అక్టోబర్ 5 (ప్రజా అక్షరం న్యూస్)

పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు కోసం ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన 'హరితహారం' కార్యక్రమం నర్వ మం డలంలో లక్ష్యం తప్పుతోంది. మొక్కలు నాటడమే తప్ప.. వాటి సంరక్షణను గాలికొదిలేయడంతో వందలాది మొక్కలు నిలువునా ఎండిపోతున్నాయి. నాటేటప్పుడు ఉన్న ఉత్సాహం, వాటిని బతికించడంలో అధికారులు చూపించకపోవడంపై స్థానికుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

నీళ్లు లేక విలవిల:

మండలంలోని ప్రధాన రహదారుల వెంట, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో హరితహారం కింద గతంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటారు. వీటికి ట్రీ-గార్డులు ఏర్పాటు చేసి లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేశారు. అయితే, నాటిన కొన్ని రోజుల పాటు ట్యాంకర్ల ద్వారా నీళ్లు పోసిన అధిక ారులు.. ఆ తర్వాత ఆ ఊసే వదిలేశారు. ప్రస్తుతం ఎండల తీ్ర వత పెరగడం, కనీసం లీటరు నీరు కూడా పోసే దిక్కు లేకఎ ోవడంతో మొక్కలన్నీ ఎండిపోయి అగ్గిపుల్లల్లా మారుతున్నాయి.

కాగితాలకే పరిమితమైన సంరక్షణ:

ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను స్థానిక పంచాయతీలు, ప్రత్యేక అధికారులకు అప్పగించినట్లు కాగితాల్లో చెప్తున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. మొక్కలు ఎండిపోతున్నా కనీసం అటువైపు చూసే నాథుడే కరువయ్యాడు. నిధులు కేటాయిస్తున్నా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా ఎందుకు చేయడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతోందని సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఉన్నతాధికారులు స్పందించాలి: లక్షలాది రూపాయల ప్రజాధనంతో నాటిన హరితహారం మొక్కలు పూర్తిగా ఎండిపోకముందే ఉన్నతాధికారులు స్పందించాలని నర్వ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే ప్రత్యేక నిధులు కేటాయించి, ట్యాంకర్ల ద్వారా ఎండిపోతున్న మొక్కలకు నీరు పోసి కాపాడాలని కోరుతున్నారు. నిర్లక్ష్యం వహించిన స్థానిక సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా రక్తదాన శిబిరం:



చిట్యాల, అక్టోబర్ 6 (ప్రజా అక్షరం ప్రతినిధి):

రక్తదానం ప్రాణదానంతో సమానమని రామన్నపేట లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ కేవీ ప్రసాద్ అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ మలక్‌పేట సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా రక్తదాన, ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో షుగర్, ర్యాండమ్ షుగర్, ఈసీజీ, ఎకో, కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అత్యవసర సమయాల్లో రక్తం అందించేందుకు రక్త నిల్వలను పెంచడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ భాస్కర్ రావు, సెక్రటరీ మహమ్మద్ ఉస్మాన్, ట్రెజరర్ నరేందర్ రెడ్డి లు తెలిపారు. అలాగే నేత్రదానంపై విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచ్లు కందిమళ్ల శిశుపాల్ రెడ్డి , మర్రి జలందర్ రెడ్డి , ఓర్సు సైదులు, నీలకంఠం లింగస్వామి, ఏర్పుల నర్సింహ, ఆనగంటి నరేష్ , మర్రి హరీష్ , ఏర్పుల వెంకటేష్ , యాదయ్య , ఎదుళ్ల అజిత్ రెడ్డి , కామినేని దుర్గ కుమార్ , నరేష్ , లవకుమార్ , రాకేష్ , శంకర్ , యాదగిరి , రమేష్ తదితరులు పాల్గొన్నారు.లయన్స్ క్లబ్ ప్రతినిధులు, మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు..

అంగన్‌వాడీ సెంటర్లను తనిఖీ చేసిన ఎంపీడీవో శ్రీనివాసులు

●ఒకటో సెంటర్‌కు నల్లా కనెక్షన్ ఇవ్వాలని ఎంపీడీవో ఆదేశం.. మూడు కేంద్రాలను పరిశీలన

● తనిఖీల్లో పాల్గొన్న పంచాయతీ సెక్రటరీ బుచ్చారెడ్డి, వార్డు మెంబర్ హనుమంతు.



నర్వ అక్టోబర్ 6 (ప్రజా అక్షరం న్యూస్):

మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, అక్కడ నెలకొన్న మౌలిక వసతుల సమస్యలపై అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. మంగళవారం (అక్టోబర్ 06) నర్వ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శ్రీనివాసులు మండల కేంద్రంలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మన పత్రిక ప్రతినిధి క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో, ఎంపీడీవో స్వయంగా రంగంలోకి దిగి కేంద్రాల నిర్వహణను, వసతులను నిశితంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో ఎంపీడీవోతో పాటు గ్రామ పంచాయతీ సెక్రటరీ బుచ్చారెడ్డి, స్థానిక వార్డు మెంబర్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఒకటో సెంటర్‌కు నల్లా కనెక్షన్ ఇవ్వాలని ఆదేశం:

తనిఖీల్లో భాగంగా ఒకటో నంబర్ అంగన్‌వాడీ కేంద్రం (సెంటర్-1) లో నెలకొన్న తీవ్ర తాగునీటి కొరత సమస్యను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. కేంద్రానికి ప్రత్యేకంగా కొత్త నల్లా కనెక్షన్ ఇప్పించాలని అక్కడి అంగన్‌వాడీ టీచర్ ఎంపీడీవోకు విన్నవించారు. నీటి వసతి లేకపోవడం వల్ల చిన్నారులకు, వంట వండడానికి పడుతున్న ఇబ్బందులను గమనించిన ఎంపీడీవో శ్రీనివాసులు దీనిపై తక్షణమే స్పందించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్యానికి తాగునీరు అత్యంత కీలకమని పేర్కొంటూ, ఒకటో సెంటర్‌కు వెంటనే కొత్త నల్లా కనెక్షన్ ఇచ్చి నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని అక్కడే ఉన్న పంచాయతీ సెక్రటరీ బుచ్చారెడ్డిని ఆదేశించారు.

మూడు కేంద్రాలలో రికార్డుల పరిశీలన:

ఈ పర్యటనలో భాగంగా ఎంపీడీవో శ్రీనివాసులు, సెక్రటరీ బుచ్చారెడ్డి, వార్డు మెంబర్ హనుమంతు మొత్తం మూడు అంగన్‌వాడీ కేంద్రాలను జల్లెడ పట్టారు. చిన్నారులకు, గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహార నాణ్యతను, కోడిగుడ్లు, బాలామృతం పంపిణీ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గర్భిణీలు, బాలింతలకు మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల సమయ పాలనపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ప్రతిరోజూ నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు పౌష్టికాహారం అందాలని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

తైక్వాండో పోటీల్లో చిట్యాల గ్రీన్ గ్రోవ్ విద్యార్థుల ప్రతిభ..



చిట్యాల, అక్టోబర్ 6 (ప్రజా అక్షరం ప్రతినిధి):

నల్గొండ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ యునైటెడ్ నల్గొండ డిస్ట్రిక్ట్ క్యూరుగీ అండ్ పూమ్సే ఛాంపియన్‌షిప్ పోటీల్లో చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. జిల్లా స్థాయి పోటీల్లో ఈ పాఠశాల కు చెందిన ఏడుగురు విద్యార్థులు వివిధ విభాగాల్లో పతకాలు సాధించారు.

అండర్-14 బాలుర విభాగంలో రాధారపు ప్రణయ్ మణిదీప్ గోల్డ్ మెడల్ సాధించగా, బొక్క శ్రీ విష్ణువర్ధన్, ఇల్లందుల విష్ణేష్ సిల్వర్ మెడల్స్, బొక్క శ్రీ హర్షవర్ధన్ రెడ్డి బ్రాంజ్ మెడల్ సాధించారు. బాలికల విభాగంలో నాలం లోచన అనన్య, జిట్ట మిథిలా సిల్వర్ మెడల్స్, బత్తుల వేదాన్షిత బ్రాంజ్ మెడల్ సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థులను చిట్యాల ఎస్సై వెంకట్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, చిన్నతనం నుంచే తైక్వాండో వంటి ఆత్మరక్షణ విద్యలను నేర్చుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై జాన్‌రెడ్డి, తైక్వాండో మాస్టర్ పట్టేడ సుధాకర్, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము పాల్గొన్నారు..

ప్రజల పాలన అంటేనే, ప్రజల వద్దకు పాలన

●ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు

● దత్తాయిపల్లిలో మార్నింగ్ వాక్ కార్యక్రమం

తుర్కపల్లి, అక్టోబర్ 06 ప్రజా అక్షరం న్యూస్

ప్రజాపాలన అంటేనే, ప్రజల వద్దకు పాలన,ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఎల్లవేళలా ప్రజలతో మమేకమై,ప్రజలకు అందుబాటులో ఉండి, నిరంతరంగా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలతో నేరుగా మాట్లాడి గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో వివరాలను అడిగి తెలుసుకున్నారు.మార్నింగ్ సందర్భంగా గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయా లేదా అనే అంశంపై ప్రజలను అడిగి తెలు సుకున్నారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతి, మౌలిక వసతుల పరిస్థితి, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు తదితర అంశాలను పరిశీలించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణము లబ్ధిదారుల పరిస్థితి ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో తెలుసుకొని సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు కేవలం కార్యాలయాలకు పరిమితం కాకుండా గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుంటూ అభివృద్ధి పనులను పరిశీలిస్తూ దత్తాయ పల్లి గ్రామంలో ప్రభుత్వ విప్ క్షేత్రస్థాయిలో పర్యటన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్, తానిల్దార్ రవికుమార్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏవో శ్రీ ఉమా, ఎంఈఓ మంజుషా రాణి, విద్యుత్ శాఖ ఏఈ బిక్షపతి, హౌసింగ్ ఏఈ నరేష్, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు తుమ్మల మమత తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ జిట్ట బాలకృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు దేవరుప్పుల ఐలయ్య, ఎరుకల వెంకటేష్ గౌడ్, దేవరుప్పుల మల్లేష్, గొప్ప లింగారెడ్డి ,నల్లరాజు, గుంటి రాజు, దానబోయిన నవీన్ ,వార్డు సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



రైతులు వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలి: గిరిబాబు

చిట్యాల, అక్టోబర్ 6 (ప్రజా అక్షరం ప్రతినిధి)



ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గి, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున వచ్చే యాసంగిలో రైతులు వరికి బదులుగా తక్కువ నీటి అవసరమయ్యే ఆరుతడి పంటలు సాగు చేయాలని వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు సూచించారు. చిట్యాల మండలకేంద్రం లో మంగళవారం విత్తన డీలర్లు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఎఫ్ పి ఓ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.జొన్న, పెసర, మినుము, నువ్వులు, స్వల్పకాలిక కూరగాయలను సాగు చేయాలని సూచించారు. వరి సాగు తప్పనిసరి అయితే నీటి వసతి ఉన్న రైతులు స్వల్పకాలిక సన్న రకాలైన ఖచీవీ-1638, తెలంగాణ సోనా వంటి రకాలను మాత్రమే పరిమితంగా సాగు చేయాలని తెలిపారు. దొడ్డు వరి విత్తనాలను విక్రయించవద్దని డీలర్లకు సూచించారు. ఆరుతడి పంటలకు అవసరమైన విత్తనాలను సింగిల్ విండో, ప్రైవేట్ డీలర్ల వద్ద అందుబాటులో ఉంచుతామని చెప్పారు.ఈ సమావేశంలో పీఏసీఎస్ వెలిమినేడు చైర్మన్ రఘుమారెడ్డి, ఖీూా డైరెక్టర్ అవిసెట్టి శంకరయ్య, సీఈవోలు నాగరాజు, హరికృష్ణ, ూాపీూా సభ్యుడు లింగారెడ్డి, ఖీూా ప్రతినిధి రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు, డీలర్లు, రైతులు పాల్గొన్నారు..

ప్రజా అక్షర న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత.



దౌల్తాబాద్ అక్టోబర్ 6(ప్రజా అక్షరం) ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు ఆదేశాల మేరకు దౌల్తాబాద్ మండలం గోవిందపూర్ గ్రామానికి చెందిన పెనుకుల పద్మకు రూ.51,000, సూరంపల్లి గ్రామానికి చెందిన చిందం జగన్నాథంకు రూ.28,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్న నేపథ్యంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి, అవసరమైన సమయంలో ప్రభుత్వ సహాయం అందేలా ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షురాలు దేవుడి లావణ్య నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శులు చిక్కుడు స్వామి, స్వామినాథ్, మండల మాజీ అధ్యక్షుడు పోతురాజు కిషన్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పిట్ల మల్లేష్, దుబ్బాక నియోజకవర్గ మన్‌కీ బాత్ కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ తాటి సాయి, గ్రామ బీజేపీ బూత్ అధ్యక్షులు తైల కుమార్, మంగలి నరేష్, కోనాయిపల్లి మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఈసీ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
- సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా,వినతి



చేర్యాల : కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం చేర్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శ్రీవాస్య సందీప్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రసాదించిన స్వతంత్ర ఎన్నికల వ్యవస్థను కాపాడాల్సిన సీఈసీ కేంద్ర బిజెపి ప్రభుత్వానికి కీలుబొమ్మగా పనిచేస్తూ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో ఓటర్ల జాబితాలో అక్రమాలు, ప్రతిపక్ష పార్టీల ఫిర్యాదులపై స్పందించకపోవడం, అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించడంపై ప్రజల్లో ఎన్నికల సంఘంపై విశ్వాసం సన్నగిల్లుతోందని ఆయన అన్నారు. దేశంలో ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో నాయకుల లక్షలాది ఓట్లను తొలగించిందని పండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం 2002 సంవత్సరం ప్రమాణికం నిబంధన పెట్టి ఓటర్లను అనేక ఇబ్బందుల పాలు చేశారని అన్నారు. రాజ్యాంగబద్ధ సంస్థ అధిపతిగా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యతను విస్మరించిన జ్ఞానేష్ కుమార్ ను తక్షణమే తొలగించాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, నంగి కనకయ్య, పొన్నబోయిన మమత, గూడెపు సుదర్శన్, మనెపల్లి కిష్టయ్య, నంగి సత్తయ్య, గోమారపు నర్సయ్య, సిద్దిరాం భద్రయ్య, బండారి శ్రీనివాస్, చరణ్, రాజు, మల్లేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రస్తుతం నెలకొన్న ఏలిన ప్రభావం వలన మన ప్రాంతంలో వర్షపాతం ఏర్పడి వర్షాలు కురవక కనీసం చిన్న కుంటలు లోకి మీరు కూడా రాలేదు



బచ్చన్నపేట:ఒకవైపు గోదావరిలో నది జలాలు సముద్రం పాలవుతుంటే కరువు ప్రాంతమైన మా చేర్యాల, బచ్చన్నపేటలోని చెరువులను నింపాలని మన గౌరవ శాసనసభ్యులు పల్లారాజేశ్వర్ రెడ్డి గారు ప్రతినిత్యం సంబంధిత దేవాదుల అధికారులతో మరియు గౌరవ శ్రీ నీటిపారుదల శాఖ మంత్రి గారితో సంప్రదించి నీటిని విడుదల జరిగినది తపస్సు పల్లి నుండి చేర్యాలకు వచ్చే వరదకాలువ గండ్లు పడినందున స్థానిక బి ఆర్ఎస్ పార్టీ నాయకులను పంపించి మూడు రోజులు కష్టపడి గండ్లు పూడ్చి కాలువను మంచిగా చేసుకొని ఈరోజు నీటిని చేర్యాల పెద్ద చెరువులోనికి నీరు చేరుకోవడం జరిగినది నీటి విడుదలకు కృషిచేసిన మన ఎమ్మెల్యే గౌరవడాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారికి ఈ ప్రాంత రైతులు ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేస్తూ చెరువు దగ్గర పుష్ప అభిషేకం పసుపు కుంకుమలతో గంగమ్మ తల్లికి స్వాగతం తెలియజేయడం ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ బాలు నరసయ్య, వైస్ చైర్ పర్సన్ మేడిశెట్టి ఉమా శ్రీధర్, టౌన్ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరరావు, అంకు గారి శ్రీధర్ రెడ్డి, పూర్మ వెంకటరెడ్డి, మంగోల్ చంటి, టౌన్ జెయింట్ సెక్రెటరీ బూరగోని తిరుపతి గౌడ్, నాయకులు యాటకనకమ్మ యాదగిరి, శివ గారి అంజయ్య, ఔషర్ల నాగమణి కిష్టయ్య, యాట బిక్షపతి, తోడేంగలరాజేష్, పాక పరశురాములు, చింతల పరశురాములు, పాక బాలయ్య, పుల్లన్న గారి రాజు, పచ్చి మడ్ల బాచి గౌడ్, కామల్ల కమలాకర్, ఔషర్ల కిషోర్ పాల్గొన్నారు

పిట్టంపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నిక:



చిట్యాల,అక్టోబర్ 06 (ప్రజా అక్షరం ప్రతినిధి): నల్గొండ జిల్లా చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీని పార్టీ కార్యకర్తల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా మేడి విష్ణువర్ధన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జక్కుల రాజు, నారగోని లింగస్వామి, అందె శేఖర్లను నియమించారు. ప్రధాన కార్యదర్శిగా మెట్టు వెంకటేష్ ను ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో పార్టీని మరింత బలోపే తం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామంలోని స్థానిక సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా మని పేర్కొన్నారు. నూతన కమిటీ ఎన్నిక పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

భూభారతి లీసర్వేపై అవగాహన సదస్సు.

- భూముల హద్దులు, ప్రభుత్వ భూముల గుర్తింపునకు జీపీఎస్ కోఆర్డినేట్లతో సర్వే.



దౌల్తాబాద్ అక్టోబర్ 6(ప్రజా అక్షరం) భూభారతి కార్యక్రమంలో భాగంగా భూముల రీసర్వేపై దౌల్తాబాద్ మండలం దీపాయంపల్లి గ్రామంలో మంగళవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గజ్వేల్ దుర్గేశ్, తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ గ్రామ పరిధిలోని భూ ముల సమగ్ర సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన భూములు, గ్రామ శివారు హద్దులు, గ్రామకంఠం భూములు, చెరువులు, కుంటలు, శిఖం భూములతో పాటు రైతులకు సంబంధించిన వ్యవసాయ భూములను సర్వే చేయ నున్నట్లు వివరించారు. భూముల కబ్జా వివరాలను పరిశీలించి, జీపీఎస్ కోఆర్డినేట్ల ఆధారంగా సర్వే నిర్వహించి ప్రతి భూమికి ప్రత్యేక నంబర్లు కేటాయించనున్నట్లు తెలిపారు.రీసర్వే ద్వారా భూముల హద్దులు స్పష్టంగా గుర్తించడంతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతులు, గ్రామ ప్రజలు రీసర్వే ప్రక్రియకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ రెవెన్యూ అధికా రులు, ఆర్ఐ నాగరాజు, సర్వేయర్ రేణుకాశ్రీ, గ్రామ పాలనాధికారి మైసయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్‌కుమార్, ఉపసర్పంచ్ మస్కూరి శ్రీశైలం, మాజీ సర్పంచ్ చిక్కుడు సత్యనారాయణ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

గడ్డి మైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు సర్పంచ్.



తుర్కపల్లి ,అక్టోబర్ 6 ప్రజా అక్షరం న్యూస్
తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామంలో బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా గ్రామ సర్పంచ్ సీత రాజు గడ్డి మైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు .సత్య సాయి బాబా సేవ సమితి సభ్యులు గడ్డి మైసమ్మ దేవాలయం ఉత్సవాల కోసం పనులను చేపట్టారు .ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగ్యా నాయక్, భూసాని వెంకటేష్ ,మంగలి వెంకటేష్, పనిగట్ల లక్ష్మణ్ గౌడ్, మహాదేవుని భాను ప్రకాష్, ఎర్రవెల్లి గాలయ్య, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, లంకల రంజిత్, సత్య సాయిబాబా సేవా సమితి అధ్యక్షుడు చింత లక్ష్మయ్య ,గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత మాక్ టెస్టులు : సిపి రష్మి పెరుమాళ్.



సిద్దిపేట అక్టోబర్ 6(ప్రజా అక్షరం ప్రతినిధి) పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఉచిత మాక్ టెస్టులు, ఆన్‌లైన్ మెంటార్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ ఐపీఎస్ తెలిపారు. ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ప్రిలిమ్స్, సబ్జెక్ట్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు.ఎస్ఐ అభ్యర్థులకు



అక్టోబర్ 10 నుంచి నవంబర్ 15 వరకు ఐదు ఉచిత మాక్ టెస్టులు, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు అక్టోబర్ 11 నుంచి డిసెంబర్ 13 వరకు పది ఉచిత మాక్ టెస్టులు నిర్వహించనున్నట్లు తెలిపారు. మాక్ టెస్టుల ద్వారా అభ్యర్థులు పరీక్ష విధానంపై అవగాహన పెంచుకోవడంతో పాటు, తమ సన్నద్ధత స్థాయిని అంచనా వేసుకుని లోపాలను గుర్తించి సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అనుభవజ్ఞులైన పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో ఆన్‌లైన్ మెంటార్‌షిప్ నిర్వహిస్తారు. పరీక్షా వ్యూహం, సమయ నిర్వహణ, పరీక్షను సమర్థవంతంగా ఎదుర్కొనే విధానం, మాక్ టెస్టుల విశ్లేషణ, తప్పులను గుర్తించి సరిదిద్దుకోవడం, చివరి దశలో ప్రిపరేషన్ తదితర అంశాలపై అభ్యర్థులకు మార్గదర్శకత్వం అందించనున్నారు.ఈ ఉచిత కార్యక్రమానికి అక్టోబర్ 5 నుంచి 8వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. పోస్టర్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లేదా సిద్దిపేట పోలీస్ అధికారిక ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ ఛానల్, ఫేస్‌బుక్ ఖాతాల్లో అందుబాటులో ఉన్న లింక్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. సిద్దిపేట పోలీస్ అధికారిక వెబ్‌సైట్‌లోనూ లింక్ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.పోలీస్ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సీపీ రష్మి పెరుమాళ్ కోరారు.

ప్రజా అక్షరం న్యూస్
TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

గ్రావిటీ ఫిల్టర్ బెడ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

- కార్మిక కుటుంబాలకు శుద్ధి చేసిన తాగునీటిని అందించేందుకు త్వరగా చర్యలు తీసుకోవాలి.
- ఏఐటీయూసీ నాయకులు.



ప్రజా అక్షరం,రామగుండం (ప్రతినిధి) అక్టోబర్ 6 :-
సింగరేణి రామగుండం రీజియన్ పరిధిలోని కార్మిక కుటుంబాలకు శుద్ధి చేసిన తాగునీటిని అందించేందుకు రూ. 20 కోట్లతో చేపట్టిన గ్రావిటీ ఫిల్టర్ బెడ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు నిర్మాణ పనులను పరిశీలించారు.నిర్మాణ పనులను పరిశీలించిన తర్వాత ఆర్జీ వన్ సివిల్ డిపార్ట్మెంట్ కు వెళ్లి డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజు ను కలిసి నిర్మాణం పనుల పురోగతిని తెలుసుకుని అనంతరం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను మాట్లాడుతూ రామగుండం రీజియన్ పరిధిలోని కార్మిక కుటుంబాలకు శుద్ధి చేసిన తాగునీటిని అందించేందుకు గ్రావిటీ ఫిల్టర్ బెడ్ నిర్మాణం చేపట్టాలని ఏఐటీయూసీ గత మూడు సంవత్సరాల క్రితం యాజమాన్యంపై ఒత్తిడి చేయడం వల్ల ఆర్జీ-1 లో రెండు సంవత్సరాల క్రితం యాజమాన్యం ఫిల్టర్ బెడ్ నిర్మాణ పనులను ప్రారంభించిందని తెలిపారు.ఇంకా 50 శాతం పనులు పూర్తి చేసేందుకు బడ్జెట్ ను యాజమాన్యం కేటాయించకపోవడం వల్ల నిర్మాణ పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని ఆరోపించారు.తక్షణమే యాజ మాన్యం పూర్తి స్థాయిలో బడ్జెట్ కేటాయించి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆర్జీ-1 బ్రాంచి సహాయ కార్యదర్శి మాదన మహేష్, ఉపాధ్యక్షులు సంకె అశోక్, బోగ సతీష్ బాబు,బ్రాంచి నాయకులు దొంత సాయన్న, చెప్యాల భాస్కర్,బిట్టి వెంకటేశ్వర్లు, ఫిట్ సెక్రటరీలు మానాల శ్రీనివాస్,పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న,గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్,బుడిమె సమ్మయ్య,దాసరి శ్రీనివాస్, అటికేటి రాజు,బొల్లి శ్రీనివాస్, ఏ.వి.ఎస్. ప్రకాశ్,తాళ్ళపెల్లి కనకయ్య,సానా జలపతి, అజీం, అవునూరి రాజేశం, ముద్దసాని రంజిత్, జెరిపోతుల దేవయ్య, ఎర్రగొల్ల చేరాలు,ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ క్యాంపెయిన్ 6.0 లో భాగంగా స్వచ్ఛతా కార్యక్రమం

:- ఆర్జీ 1 కార్యాలయం ప్రాంగణంలో ఈ-వేస్ట్ సేకరణ



ప్రజా అక్షరం,రామగుండం (ప్రతినిధి) అక్టోబర్ 6 :- మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల ప్రకారం సింగరేణి వ్యాప్తంగా అక్టోబర్ 2 నుండి 31 వరకు తలపెట్టిన స్పెషల్ క్యాంపెయిన్ 6.0 – డిస్పోజల్ ఆఫ్ ఈ-వేస్ట్ లో భాగంగా రామగుండం ఏరియా.1 జీఎం కార్యాలయ ప్రాంగణంలో ఎన్విరాన్మెంట్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించడము జరిగినది.ఈ కార్యక్రమానికి ఆర్జీ.1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ పాల్గొని ఉద్యోగులతో కలిసి పనికిరాని,పాడైన,ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాలను (ఈ-వేస్ట్) సేకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డబ్బాలలో వేయడం జరిగినది.అలాగే జీఎం తో పాటు జీఎం కార్యాలయ ఉద్యోగులు,సిబ్బంది కూడా తమ వద్ద ఉన్న ఈ-వేస్ట్ పరికరాలను సేకరించి ప్రత్యేక డబ్బాలలో పడవేశారు.ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం కే.చంద్ర శేఖర్, ఎజియం ఐఇడి ఆంజనేయులు,డిజియం ఫైనాన్స్ ధన లక్ష్మి భాయి, డిజియం ఫారెస్ట్ కర్ణ, పర్యావరణ పరిరక్షణ అధికారి వేణు,ఐటి మేనేజర్ రాజేష్, జూనియర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగ విద్యార్థి ప్రతినిధుల జాతీయ సదస్సుకు ఎంఎస్ఎఫ్ భారీ తరలింపు





మల్కాజిగిరి అక్టోబరు 06 ప్రజా అక్షరం మాదిగ విద్యార్థి ప్రతినిధుల జాతీయ సదస్సుకు మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి ఎంఎస్పీ (మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో విద్యార్థులు,యువత పెద్ద ఎత్తున బైకుల పైన తరలివెళ్లారు. ఆనంద్‌బాగ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన జాతీయ సదస్సుకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, మేధ్చల్--మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జి తిప్పారపు లక్ష్మణ్, జాతీయ నాయకులు కేశపాగ రామచందర్ మాదిగ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరయ్యే జాతీయ సదస్సుకు విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్లు తెలిపారు. ప్రత్యేక డ్రెస్ కోడ్‌తో విద్యార్థులు సదస్సుకు తరలివెళ్లడం జరిగిందన్నారు. జాతి, సమాజ అభివృద్ధికి భవిష్యత్‌లో చేపట్టాల్సిన ఉద్యమాలు, సామాజిక అంశాలపై విద్యార్థులకు ఈ సదస్సులో దిశానిర్దేశం జరుగుతుందని పేర్కొన్నారు.విద్యార్థులు తమ హక్కులు, సామాజిక బాధ్యతలు, ఉద్యమాలపై అవగాహన పెంపొందించుకోవడానికి జాతీయ సదస్సు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.విద్యార్థులు భవిష్యత్‌లో సామాజిక సమస్యలపై బాధ్యతాయుతంగా వ్యవహరించే విధంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్, వి.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు బచ్చలకూర స్వామి,మల్కాజిగిరి మండల అధ్యక్షుడు యు.రామచందర్, బోగారం పవన్, చిన్న బాబు, ఎంఎస్పీ ఆల్వాల్ మండల అధ్యక్షుడు మధు, బత్తిని శివ, పోశాలు,నరేష్, కార్తీక్, భవాని,తరుణ్ కుమార్ పాల్గొన్నారు.

8వ డివిజన్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం



ప్రజా అక్షరం,రామగుండం (ప్రతినిధి) అక్టోబర్ 6 :-
రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 8వ డివిజన్ లోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డివిజన్ కార్పొరేటర్ పర్లపల్లి పుష్పలత బాబు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు,బాలింతలు,చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం ఎంతో ఉపయోగకరమని తెలిపారు.తల్లులు,పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రజిత,రమాదేవి,
విజయలక్ష్మి,సూపర్‌వైజర్ జమున తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ చల్లూరు గుట్టలపై క్రషర్ దందా!

- గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్న పనులు
- నిలిపివేసిన క్రషర్ పనులు మళ్లీ ప్రారంభం
- గ్రామపంచాయతీ అనుమతులు లేవంటున్న స్థానికులు
- ప్రకృతి సహజసిద్ధమైన గుట్టలను యథేచ్ఛగా కొల్లగొడుతున్నారని ఆరోపణలు
- అధికారులు తక్షణమే పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్



రాజాపేట, అక్టోబర్ 6(ప్రజా అక్షరం):
రాజాపేట మండలంలోని చల్లూరు శివారులోని 322 సర్వే నంబర్ పరిధిలో ఉన్న గుట్టల్లో క్రషర్ పనులు మళ్లీ కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో నిలిపివేసిన పనులను తాజాగా గుట్టుచప్పుడు కాకుండా తిరిగి ప్రారంభించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ నుంచి అవసరమైన అనుమతులు లేకుండానే పనులు కొనసాగిస్తున్నారని వారు పేర్కొంటున్నారు. ప్రకృతి సహజసిద్ధంగా ఏర్పడిన గుట్టలను కొంతమంది కేవలం ధనార్జనే ధ్యేయంగా తవ్వకాలు చేపట్టి కొల్లగొడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుట్టలను తొలిచేయడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లడంతోపాటు భవిష్యత్‌లో గ్రామ పరిసరాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా క్రషర్ పనులు కొనసాగుతున్నాయా? సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. 322 సర్వే నంబర్ పరిధిలో జరుగుతున్న పనులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అనుమతులు లేకుంటే వెంటనే నిలిపివేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.





ఓటు చోరీ చేసి కేంద్రంలో అధికారంలోకి వచ్చారు

:- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



ప్రజా అక్షరం,రామగుండం (ప్రతినిధి) అక్టోబర్ 6 :-
కేంద్ర ప్రభుత్వ తీరుపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో ప్రస్తుతం కనిపిస్తున్న పరిణామాలు నిరంకుశ పాలనను తలపిస్తున్నాయని ఆరోపించారు.దేశంలో ఎన్నికల వ్యవస్థ,ఓటర్ల హక్కుల పరిరక్షణపై కేంద్రం వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని అన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూఓట్లు గెలవలేక చీటింగ్ చేసి పరీక్షలో పాస్ అయినట్టుగా ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడి అధికారంలోకి వచ్చారని విమర్శించారు.ఎన్నికల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు నిజమైతే ఇది దేశ చరిత్రలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య సంక్షోభంగా మారుతుందని,13 కోట్ల మంది ఓటర్ల హక్కులను తొలగించారనే ఆరోపణలు ఉన్నాయని,ఓటు హక్కును ప్రజల నుంచి దూరం చేసే ప్రయత్నాలు జరిగితే అది ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు అని తెలిపారు.ఎన్నికల సంఘం ఉన్నతాధికారులు తమ రాజ్యాంగ బద్ధమైన బాధ్యతలకు అనుగుణంగా వ్యవహరించకుండా అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే భావన ప్రజల్లో కలుగుతోందని పేర్కొన్నారు.
ఎంపీ డిమాండ్లు:ఎన్నికల్లో అవకతవకల ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి.ఓటర్ల హక్కులను పూర్తిగా పరిరక్షించాలి.ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం కలిగేలా పారదర్శకత పాటించాలిఎన్నికల సంఘం తన బాధ్యతలను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి.చీటింగ్ చేసి పరీక్షలో పాస్ అయిన వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పే వారు, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఆరోపణలపై ఎందుకు సమాధానం చెప్పడం లేదని ప్రశ్నించారు.ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు.

మన ప్రజా అక్షరం న్యూస్
TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్యాక్ లాగ్ విద్యార్థులకు పరీక్ష ఫీజు గడువు



మన ప్రజా అక్షరం/ రామన్నపేట, అక్టోబర్ 06
రామన్నపేట మండలంలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గతంలో డిగ్రీ పూర్తి చేసి 3వ మరియు 5వ సెమిస్టర్ లలో బ్యాక్ లాగ్ లు ఉన్న విద్యార్థులకు పరీక్షలు రాసుకునేందుకు విశ్వవిద్యాలయం మరో అవకాశం కల్పించిందని కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం తెలిపారు.2021 నుండి 2025 విద్యా సంవత్సరాల మధ్య 3వ సెమిస్టర్, 5వ సెమిస్టర్ బ్యాక్ లాగ్ ఉన్న విద్యార్థులు తమ పరీక్ష ఫీజులను కళాశాలలోని పరీక్షల విభాగంలో ఈ నెల 15వ తేదీలోగా చెల్లించాలని సూచించారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పట్టభద్రుల ఓటు నమోదు చేసుకున్న దైద రవీందర్ దంపతులు



మన ప్రజా అక్షరం /నకిరేకల్, అక్టోబర్ 05:
నల్లగొండ – ఖమ్మం – వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఓటు నమోదులో భాగంగా నకిరేకల్ తహశీల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ తన సతీమణి స్వప్న తో కలిసి పట్టభద్రుల ఓటు హక్కును నమోదు చేసుకున్నారు.
నకిరేకల్ తహశీల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ యశ్వంత్ సమక్షంలో వారు ఓటు నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా దైద రవీందర్ దంపతులు మాట్లాడుతూ ప్రతి గ్రాడ్యుయేట్ తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఒక ఆయుధమని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఓటును నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

ఎమ్మెస్ ఎఫ్ ప్రతినిధుల జాతీయ సదస్సు



వలిగొండ అక్టోబర్ 6 ప్రజాఅక్షరం ప్రతినిధి
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగ విద్యార్థి ఫెడరేషన్ ప్రతినిధుల సభకు మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ కు బయలుదేరడం జరిగింది.
మాదిగ విద్యార్థి ఫెడరేషన్ జాతీయ ప్రతినిధుల సభ ముఖ్య ఉద్దేశం ఉన్నత విద్యా మరియు ఉపాధి కల్పన విద్యార్థుల భవిష్యత్ కార్యక్రమాల పై మరియు మాదిగ విద్యార్థులు ఉన్నత విద్య అందిపుచ్చుకోవడానికి మందకృష్ణ మాదిగ ముఖ్య ఉద్దేశం వర్గీకరణ ఫలాలు విద్యార్థులు అందిపుచ్చుకోవడానికి విద్యను బలోపేతం చేయడానికి జరిగే సభను జయప్రదం చేయడానికి ఎమ్మార్పీఎస్ వలిగొండ మండల అధ్యక్షుడు కందుల నరేష్ మాదిగ,మాజీ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ ఎమ్మెస్ పి జిల్లా నాయకులు పొద్దుటూరు గ్రామ సర్పంచ్ దుబ్బ దానయ్య మాదిగ అధికార ప్రతినిధి బూడిదభాస్కర్ మాదిగ ప్రధాన కార్యదర్శి కందుల శివకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు దుబ్బ శ్రీకాంత్ భాస్కర్ బాలు సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలపై అవగహన



రాజాపేట: అక్టోబర్ 6(ప్రజా అక్షరం):
పిల్లలకు ఇచ్చేటటువంటి వ్యాధి నిరోధక టీకాల పైన ఆశ కార్య కర్తలకు జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ రామక్రిష్ణ అవగహన కల్పించారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాజాపేటలో ఆశ కార్య కర్తల సమీక్ష సమావేశం



నిర్వహించారు. జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ రామక్రిష్ణ అన్ని నేషనల్ ప్రోగ్రామ్స్ మీద సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా పిల్లలకు ఇచ్చేటటువంటి వ్యాధి నిరోధక టీకాల పైన ఆశ కార్య కర్తలకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫిసర్ డాక్టర్ మోస్సెస్ రాజ్ , జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫిసర్ విజయరాణి,సూపర్ వైసర్ శ్రీను, ఎపడమియాలాజిస్ట్ నర్సింహా,ఆరోగ్య విస్తరణ అధికారి బీకు నాయక్, సూపర్ వైసర్ విజయలక్ష్మి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవిడర్స్,హెల్త్ అసిస్టెంట్స్ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటా ఇంకుడు గుంతలపై విస్తృత అవగాహన కల్పించాలి

:- రామగుండం నగర కమిషనర్ జె.అరుణ శ్రీ





ప్రజా అక్షరం,రామగుండం (ప్రతినిధి) అక్టోబర్ 6:-
జల సంచయ్,జన భగీధారీ పథకంలో భాగంగా ఇంటింటా ఇంకుడు గుంత నిర్మించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించడానికి విస్తృత ప్రచారం నిర్వహించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరు ణ శ్రీ మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాల యంలో మంగళ వారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని ప్రైవేటు ఇళ్ల యజమానులకు భూగర్భ జలాలను పరిరక్షించడానికి ఇంకుడు గుంతల నిర్మాణ ఆవశ్యకతను వివరించాలని, ప్రతి స్వశక్తి సంఘ సమావేశానికి వార్డు అధికారులు హాజరై ఇంకుడు గుంతల నిర్మాణంపై అవగాహన కల్పించాలని అన్నారు.హోర్డింగ్ లు కూడా ప్రదర్శించాలని అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ సంస్థల్లో,కమ్యూనిటీ బోర్ బావుల వద్ద ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టడానికై చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వశే నిర్దేశించిన గడువు లోపు లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇంకుడు గుంతల నిర్మాణం వేగంగా చేపట్టి సంబందిత వెబ్ సైటు లో ఎప్పటికప్పుడు ఫోటో లు అప్ లోడ్ చేయాలని తెలిపారు.ఆర్థిక సంవత్సరం మూడో త్రై మాసికంలో ప్రవేశించినందున మార్చి లోగా 100 శాతం లక్ష్యం చేరుకోవడానికి ఆస్తి పన్ను, నల్లా బిల్లు,ట్రేడ్ లైసెన్స్ రుసుం వసూళ్లలో వేగం పెంచాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెం కటస్వామి,టిపిఓ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీని వాస్,ఆర్ఐ ఖాజా, సీనియర్ అసిస్టెంట్ సాగర్, జూనియర్ అసి స్టెంట్ సౌమ్య,నరేష్,వార్డు అధికారులు,అసిస్టెంట్ పాల్గొన్నారు.

అదనపు అంతస్తులపై మల్కాజిగిరి జోన్ (ఎం ఎం సి) టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకున్నారు.







మల్కాజిగిరి అక్టోబర్ 06 ప్రజా అక్షరం
మల్కాజిగిరి జోన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అనధికార నిర్మాణాలు, అదనపు అంతస్తులపై మల్కాజిగిరి జోన్ (ఎం ఎం సి) టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకున్నారు.మౌలాలీ సర్కిల్-4 పరిధిలోని సింహాద్రి నగర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టిన అనధికార నిర్మాణాన్ని ఎం ఎం సి సిబ్బంది కూల్చివేశారు. అదేవిధంగా మల్కాజిగిరి సర్కిల్ 05 పరిధిలో ప్రశాంత్ నగర్, పి.వి.ఎన్ కాలనీ పరిధిలో నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా నిర్మించిన అదనపు అంతస్తులను,(ఎక్స్ట్రా ఫ్లోర్) కూల్చివేసి పనులను నిలిపివేశారు.అధికారులు మాట్లాడుతూ:మల్కాజిగిరి జోన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.భవన నిర్మాణాలు చేపట్టే వారు తప్పనిసరిగా (ఎం ఎం సి)నుంచి ముందస్తు అనుమతులు పొందాలని స్పష్టం చేశారు.అనుమతి పొందిన ప్లాన్‌కు భిన్నంగా అదనపు అంతస్తులు వేసినా, నిబంధనలు అతిక్రమించినా చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కూల్చివేతల కార్యక్రమంలో ఎం ఎం సి మౌలాలి ఉప కమిషనర్ (డి.సి) బాలకృష్ణ ప్రసాద్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏ.సీ.బీ) శ్రీనివాసరావు మరియు సిబంది పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న నకిలీ ఏజెంట్లు - కేంద్రం హెచ్చరికలు బేఖాతరు



హైదరాబాద్: అధిక వేతనం, మంచి స్థిరమైన ఉపాధిపై ఆశతో విదేశాలకు వెళ్లాలనుకునే వారిని నకిలీ ఏజెంట్లు మోసగిస్తున్నారు. రెండు రాష్ట్రాల్లో ఇలాంటి బాధితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. గతంలో అయితే కేవలం గల్ఫ్ దేశాలకు వెళ్లేవారు మాత్రమే మోసాల బారిన పడగా ఇటీవల రష్యా, ఆర్మేనియా, సెర్బియా, గ్రీస్, ఇటలీ, లూథియానా, జర్మనీ, ఆస్ట్రేలియా, లావోస, మాల్టా, మయన్మార్, కాంబోడియా, సింగపూర్?, ఇండోనేషియా, థాయిలాండ్ దేశాలకు పంపుతామంటూ ఏజెంట్లు మోసగిస్తు న్నారు. పలువురిని సైబర్ నేరాల్లోనూ ఇరికిస్తున్నారు. 2023-25 మధ్య కాలంలో విదేశీ ఉద్యోగాల పేరిట మోసగించారంటూ ఏపీ నుంచి 1495 తెలంగాణ నుంచి 339 ఫిర్యాదులు అందాయని, దేశంలోనే అత్యధిక ఫిర్యాదులు 38 శాతం ఏపి నుంచి టీజీ 4వ స్థానంలో ఉందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఇటీవల పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పడం పరిస్థితి తీవ్రతకు నిదర్శనం. ఇలా జాబ్ పేరుతో డబ్బులు వసూలు చేయడం, చెప్పిన ఉద్యోగానికి బదులు వేరి పని, సమయానికి జీతాలు చెల్లించకపోవడం, పాస్?పోర్టులు లాక్కోవడం, తప్పుడు ఉద్యోగ ఒప్పందాలు, నకిలీ వీసాలు, విజిటింగ్? వీసా, నకిలీ ఆఫర్‌లెటర్లపై పంపడం, విదేశాలకు చేర్చాక ఇబ్బందుల్లోకి తోసేయడం వంటి ఘటనలు ఇటీవలి కాలంలో పెరుగుతున్నట్లు బాధితుల నుంచి ఫిర్యాదులు పెరుగుతున్నాయివేల సంఖ్యలో నకిలీ ఏజెంట్లుతెలంగాణలో లైసెన్సు కలిగిన ఏజెంట్లు కేవలం 104 మంది మాత్రమే ఉన్నారు. హైదరాబాద్?, రంగారెడ్డి, కరీంనగర్?, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్?, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో ప్రధాన ఆఫీస్?లతో సహా అనుబంధ కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నారు. అన్నీ కలిపి 150లోపు వరకుంటాయి. నకిలీ ఏజెంట్లు మాత్రం వేల సంఖ్యలో ఉన్నారు.2026లో సీబీఐ ఒక అంతర్జాతీయ నెట్‌వర్క్‌పై దర్యాప్తు చేసే క్రమంలో విదేశీ ఉద్యోగాల పేరిట ఇండియన్స్ మయన్మార్, కాంబోడియా వంటి దేశాల్లోని సైబర్ నేరాల అడ్డాలకు తరలిస్తున్నట్టుగా తేల్చింది."విదేశీ ఉద్యోగాల పేరిట మోసపోయినట్లు గుర్తిస్తే బాధితులు సంబంధిత రిక్రూటింగ్ ఏజెంట్‌పై ఆన్‌లైన్‌లో ఈ మైగ్రేట్ వెబ్‌సైట్?లో ఫిర్యాదు చేయవచ్చు. 1800-11-3090 హెల్ప్?లైన్? ద్వారా విదేశీ ఉద్యోగాలకు సంబంధించిన సమాచారం, సహాయ, ఫిర్యాదులపై మార్గనిర్దేశనం పొందవచ్చు. గుర్తింపు లేని ఏజెంట్?లపై సంబంధిత పోలీస్? స్టేషన్లలో ఫిర్యాదు చేయచ్చు" - విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలైసెన్స్ లేని సంస్థలు మూసివేయా లివిదేశాల్లో ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఘటనలు పెరుగుతున్నాయని, సైబర్‌మోసాల కేంద్రాల్లో బందీలుగా చేసే ఘటనలు పెరుగుతున్నాయని కేంద్ర హోం శాఖ వారం కిందట రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను హెచ్చరించింది. విదేశాంగ శాఖ పరిధిలోని వలసదా రుల విభాగం నుంచి సరైన లైసెన్స్? లేకుండా పనిచేసే ఏజెన్సీలను, చట్టవిరుద్ధమైన మార్గాల్లో విదేశాలకు పంపించే సంస్థలను తక్షణమే మూసివేయాలని సూచించింది. అయినా ఈ దిశగా ఎలాంటి చర్యలు లేవు.రోడ్ సెక్షన్‌లో బాధితుడి నరకయాతనఒమన్‌లో మున్సిపాలిటీ ఉద్యోగం, ఆకర్షణీయమైన జీతమంటూ నిర్మల్? జిల్లా ఖానాపూర్?కు చెందిన బోర్వంతుల నగేశ్?కు జగిత్యాలకు చెందిన ఏజెంట్? ఆశ చూపాడు. కమీషన్? తీసుకునీ మరీ పంపాడు. అక్కడి అధికారులు మున్సిపాలిటీలో కాకుండా రోడ్? సెక్షన్?లో పని చేయిస్తూ నరకం చూపిస్తున్నారని ఇటీవల బాధితుడు సెల్ఫీ వీడియో పంపాడు. తనలాగే జగిత్యాలకు చెందిన వందల సంఖ్యలో బాధితులు ఏజెంట్ల చేతిలో మోసపోయి ఒమన్?లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాపాడాలంటూ వేడుకున్నాడు. మరో ఘటనలో ఒమన్? నుంచి తిరిగి వచ్చిన వారిలో కొందరు జగిత్యాల ఎస్పీకి ఏజెంట్?పై ఫిర్యాదు చేశారు.

ప్రజా అక్షర న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

పెద్దకాపర్తిలో ఉచిత మెగా రక్తదాన, వైద్య శిబిరం







మన ప్రజా అక్షరం /రామన్నపేట, అక్టోబర్ 05:

రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఇబ్బందులు పడుతున్న వారికి అండగా నిలిచేందుకు రక్త నిల్వలను పెంచాలనే లక్ష్యంతో పెద్దకాపర్తి గ్రామంలో ఉచిత మెగా రక్తదాన, ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.రామన్నపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్ లయన్ కె.వి. ప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ డా. భాస్కర్ రావు, కార్యదర్శి లయన్ మహమ్మద్ ఉస్మాన్, కోశాధికారి లయన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ యశోద హాస్పిటల్ మలక్ పేట వారి సౌజన్యంతో షుగర్, ర్యాండమ్ షుగర్, ఈసీజీ, 2డీ ఎకో, కంటి పరీక్షలు, రక్తదానం వంటి సేవలను అందించామని తెలిపారు. డా. రవితేజ, రేవంత్, దుర్గశ్రీ, నీహారికలు గ్రామస్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారని పేర్కొన్నారు.అత్యవసర సమయంలో రక్తం అవసరమైన వారికి సహాయం అందించడమే లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్న రామన్నపేట లయన్స్ క్లబ్ ప్రతినిధులను రీజినల్ చైర్ పర్సన్ లయన్ ఇంద్రసేనా రెడ్డి గుర్రం, లయన్ యాదమ్మ, చార్టర్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి యపాల, మర్రి గోపాల్ రెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, కాకులరపు బొర్రారెడ్డి, గ్రామస్థులు అభినందించారు.ఐ డొనేషన్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, టెక్నీషియన్ జానీ ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచులు కందిమళ్ళ శిరుపాల్ రెడ్డి, మర్రి జలంధర్ రెడ్డి, ఓర్సు సైదులు, నీలకంఠం లింగస్వామి, ఏర్పుల నర్సింహ, ఆనగంటి నరేష్, మర్రి హరీష్, ఏర్పుల వెంకటేష్, యాదయ్య, ఎదుళ్ళ అజిత్ రెడ్డి, కామినేని దుర్గకుమార్, నరేష్, లవకుమార్, రాకేష్, శంకర్, యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ సంఘం వెంకటాపూర్ మండల కమిటీ ఎన్నిక



ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06

నాయి బ్రాహ్మణ సంఘం వెంకటాపూర్ మండలం కేంద్రంలో పాలంపేట గ్రామంలో సమావేశమై మండల కమిటీని ఎన్నుకోవడం జరిగినది. మండల కమిటీ అధ్యక్షులుగా నడిగోటి ప్రభాకర్ ను ఎన్నుకోవడం జరిగినది. గౌరవ అధ్యక్షులుగా వేల్పుగొండ మధు, ముఖ్య సలహాదారులుగా మాచర్ల రాజు మొగిలిచర్ల మొగిలి,ప్రధాన కార్యదర్శిగా మొగిలిచర్ల అనిల్ , ఉపాధ్యక్షులుగా అన్నం రాజ్ కుమార్, మొగిలిచర్ల శరత్, శ్రీరాముల రాజు, ప్రచార కార్యదర్శి నడిగోటి శ్రీనివాస్, కార్యదర్శి మురహరి సంపత్, కోశాధికారి మాచర్ల కోటి, కార్యవర్గసభ్యులుగా వేల్పుగొండ సతీష్, తుదితరులను ఎన్నుకోవడం జరిగినది. ఈ మండల కమిటీని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు వేల్పుగొండ సతీష్ , ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి శ్రీనివాస్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ మురహరి శ్రీకాంత్, కోశాధికారి నడిగోటి వేణు,కార్యదర్శి సూత్రపు కర్ణాకర్ ములుగు మండల అధ్యక్షుడు చిక్కుల శివాజీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పుగొండ సతీష్ మాట్లాడుతూ ఇప్పటికే నాయి బ్రాహ్మణ సంఘం రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాలలో వెనుకంజలో ఉన్నందున నాయి బ్రాహ్మణులు అందరూ ఐక్యమత్యంతో కలిసి రావాలని, అన్ని రంగాలలో ముందుకు వెళ్లే విధంగా రాబోయే తరాలకు ఆదర్శంగా ఉండే విధంగా కార్యాచరణ చేపట్టాలని పిలుపునివ్వడం జరిగినది.

అంగన్వాడి కేంద్రాలే విద్యకు తొలి మెట్టు

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్.





రాజాపేట, అక్టోబర్ 6(ప్రజా అక్షరం):

రాజాపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మేకల రమేష్ ఆధ్వర్యంలో అంగన్ మిలాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాలే విద్యకు తొలిమెట్టుగా భావించి పి ఎం నరేంద్ర మోడీ పిలుపుమేరకు రాజాపేట, రఘునాథపురం అంగన్వాడీ సెంటర్లు సందర్శించి అంగన్వాడీ టీచర్లను, ఆయాలను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలే మాతా శిశు సంరక్షణ కేంద్రాలుగా ఉండడం గర్వంగా ఉందన్నారు. అనంతరం మండల స్థాయి కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ కార్యక్రమాలను ప్రజల మధ్యకు తీసుకెళ్లాలని, జరగబోయే సేవా సంకల్ప అభ్యాన్ కార్యక్రమానికి రాజాపేట నుండి భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేకల రమేష్ , రాజాపేట సర్పంచ్ కోయ మధు,కస్తూరి మాధురి చెంద్ర, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దాచేపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కాసోజు సంపత్ పట్టణ అధ్యక్షులు సాధనబోయిన శంకర్ మండల ప్రధాన కార్యదర్శి మెండు భగవాన్ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు శేఖర్ రెడ్డి సీనియర్ నాయకులు గాండ్ల నర్సింగరావు చలమల్లపల్లి లక్ష్మణ్, చిగుళ్ల వీరయ్య, బూత్ అధ్యక్షులు బిరు సురేష్, కాకల్ల సిద్దులు, బూరెళ్ల శ్రీనివాస్, కటికం నర్సిములు, గుజ్జ రామచెంద్రం, భోగ పాండు, బీమన పల్లి రమేశ్, కటికం నగేష్, మహిళా నాయకులు బూర్గు రాణి, బూరెళ్ల శ్రీవాణి,జంగా వెంకటలక్ష్మి,బూర్గు రాణి పాల్గొన్నారు.

ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్

అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

ములుగు జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 6,,

తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో ఎస్సై (ఎస్ ఐ), పోలీస్ కానిస్టేబుల్ (పి సి) ఉద్యోగ నియామకాలకు సిద్ధమవుతున్న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థులకు ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ వరకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ అందించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు.డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ములుగు జిల్లా అధికారి కొమురయ్య, ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ సంచాలకులు డాక్టర్ కె. జగన్‌మోహన్ తెలిపారు. అభ్యర్థుల ఎంపిక స్టడీ సర్కిల్ నిబంధనలు, రిజర్వేషన్ రోస్టర్/రిజర్వేషన్ నిష్పత్తి, డిగ్రీలో సాధించిన మార్కుల ఆధారంగా జరుగుతుందని పేర్కొన్నారు.సమర్పించాల్సిన ధ్రువీకరణ పత్రాలు
ఎస్సై/పీసీ పోస్టులకు దరఖాస్తు చేసిన అప్లికేషన్ లేదా అక్‌నాలెడ్జ్‌మెంట్ ఫారం, ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ సర్టిఫికెట్లు, టీసీ, కులం, ఆదాయం, రెసిడెన్షియల్, ఆధార్ కార్డులతో పాటు అవసరమైన ఇతర ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తుతో సమర్పించాలి.
అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్, ఆర్టీసీ కాలనీ, వడ్డేపల్లి, హనుమకొండలో సమర్పించాలి. దరఖాస్తుల స్వీకరణ అక్టోబర్ 6, 2026 నుంచి అక్టోబర్ 10, 2026 సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది.మరిన్ని వివరాల కోసం 9160606862 నంబర్‌లో స్టడీ సర్కిల్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

విధుల్లో ప్రమాదానికి గురైన పారిశుధ్య కార్మికుడికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శ



ఉప్పల్ : ప్రతినిధి అక్టోబర్ 6

విధి నిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన పారిశుధ్య కార్మికుడు నాగారం నరసింహను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం పరామర్శించారు. నాచారం డివిజన్‌లో శానిటేషన్ వర్కర్‌గా పనిచేస్తున్న నాగారం నరసింహ అక్టోబర్ 2న ఉదయం హబ్సిగూడ వద్ద రోడ్డు శుభ్రం చేస్తుండగా అకస్మాత్తుగా వచ్చిన ఓ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నరసింహ రెండు కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం అనంతరం నరసింహను సనత్‌నగర్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న నరసింహను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు వైద్యులు అందిస్తున్న చికిత్స, ఆరోగ్య పురోగతిపై ఆరా తీశారు. నరసింహ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం నరసింహ కుటుంబానికి ఎమ్మెల్యే రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నరసింహకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్యులను కోరారు. ఈ క్రమంలో ఈఎస్ఐ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయను కలిసి నరసింహకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. విధుల్లో ఉండగా ప్రమాదానికి గురైన పారిశుధ్య కార్మికుడికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు, నాగారం బాబు, ఎస్ఎఫ్ఏ ఏకస్వామి తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి సంప్రదాయాలకు ప్రతీక

- భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు
- అక్టోబర్ 10 నుండి 18 వరకు తొమ్మిది రోజులవరకు బతుకమ్మ
- తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు ప్రతిరూపం బతుకమ్మ
- బతుకమ్మలో ప్రకృతి పరిమళం, తెలంగాణ సంస్కృతి వైభవం



గజ్వేల్: అక్టోబర్6 (ప్రజా అక్షరం):

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ఈ ఏడాది అక్టోబర్ 10 నుంచి 18వ తేదీ వరకు తొమ్మిది రోజులపాటు వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధనకు, మహిళల ఐక్యతకు, తెలంగాణ సంస్కృతి గొప్పతనానికి ప్రతీక అని అన్నారు. పూలను అందంగా పేర్చి బతుకమ్మను తయారు చేసి భక్తిశ్రద్ధలతో పూజించడం మన పూర్వీకుల నుంచి వస్తున్న గొప్ప సంప్రదాయమన్నారు. బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, ప్రకృతిని గౌరవించడం, సంప్రదాయాలను కాపాడుకోవడం, మహిళల ఐక్యతను చాటడం వంటి గొప్ప సందేశాన్ని అందించే సాంస్కృతిక వేడుక అని రామకోటి రామరాజు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో బతుకమ్మ పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

తొమ్మిది రోజుల విశిష్టత:అక్టోబర్ 10న ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై, 11న అటుకుల బతుకమ్మ, 12న ముద్దపప్పు బతుకమ్మ, 13న నానబియ్యం బతుకమ్మ, 14న అట్ల బతుకమ్మ, 15న అలిగిన బతుకమ్మ, 16న వేపకాయల బతుకమ్మ, 17న వెన్నముద్దల బతుకమ్మ, చివరగా అక్టోబర్ 18న సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది.

1. అక్టోబర్ 10 – ఎంగిలిపూల బతుకమ్మ: మహాలయ అమావాస్య రోజు బతుకమ్మ పండుగ ప్రారంభమవుతుంది. ఈరోజు తక్కువ పూలతో బతుకమ్మను చేస్తారు. నైవేద్యంగా నువ్వులు, నూకలు, బియ్యం సమర్పిస్తారు.
2. అక్టోబర్ 11 – అటుకుల బతుకమ్మ: రెండో రోజు. కొత్త బియ్యంతో చేసిన అటుకులను బెల్లంతో కలిపి నైవేద్యంగా పెడతారు.
3. అక్టోబర్ 12 – ముద్దపప్పు బతుకమ్మ: మూడో రోజు. పెసరపప్పు, బెల్లం, పాలతో చేసిన ముద్దపప్పును నైవేద్యంగా సమర్పిస్తారు.
4. అక్టోబర్ 13 – నానబియ్యం బతుకమ్మ: నాలుగో రోజు. బియ్యాన్ని నానబెట్టి బెల్లం, పాలతో కలిపి నైవేద్యంగా పెడతారు.
5. అక్టోబర్ 14 – అట్ల బతుకమ్మ: ఐదో రోజు. బియ్యం పిండితో అట్లను చేసి అమ్మవారికి నైవేద్యంగా పెడతారు.
6. అక్టోబర్ 15 – అలిగిన బతుకమ్మ: ఆరో రోజు అమ్మవారు అలిగినట్లు భావించి ఈరోజు బతుకమ్మను చేయరు.
7. అక్టోబర్ 16 – వేపకాయల బతుకమ్మ: ఏడో రోజు. బియ్యం పిండిని వేపకాయల ఆకారంలో చేసి, నూనెలో వేయించి నైవేద్యంగా సమర్పిస్తారు.
8. అక్టోబర్ 17 – వెన్నముద్దల బతుకమ్మ: ఎనిమిదో రోజు. నువ్వులు, బెల్లం, వెన్నతో చేసిన ముద్దలను నైవేద్యంగా పెడతారు.
9. అక్టోబర్ 18 – సద్దుల బతుకమ్మ: చివరి రోజు, అత్యంత ముఖ్యమైన పండుగ. ఈరోజు అతి పెద్ద బతుకమ్మను తయారు చేస్తారు. ఐదు రకాల సద్దులు, పిండివంటలు నైవేద్యంగా సమర్పించి, సాయంత్రం చెరువులలో బతుకమ్మను నిమజ్జనం చేస్తారు.

నల్లగొండ జిల్లాలో ఘోర ప్రమాదం.. ఇద్దరి మృతి, మరో ఇద్దరికి తీవ్రగాయాలు..

నల్లగొండ: దేవరకొండ మండలం అంబటోనిగూడెం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఇద్దరు మృతిచెందగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని బాధితులను దేవరకొండ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రమాద తీరును పరిశీలించి మృతిచెందిన వారి వివరాలను ఆరా తీశారు.ఈ మేరకు మృతులను నేరడుగొమ్ము మండలం పెద్దమునగల్ గ్రామానికి చెందిన అంజయ్య, చందంపేట మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన కోటేశ్‌గా గుర్తించారు. అనంతరం బాధిత కుటుంబాలకు సమాచారం అందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే, చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిపై బాధిత కుటుంబాల్లో ఆందోళన నెలకొంది.

ప్రజా అక్షర న్యూస్
TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

తెలంగాణలో 35 మంది ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల తొలగింపు



హైదరాబాద్ : తెలంగాణలో 35 మంది ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల తొలగింపు నకిలీ విద్యార్హత సర్టిఫికెట్లు సమర్పించారని నిర్ధారణ కాంట్రాక్టు నుంచి రెగ్యులరైజ్ అయ్యాక వెలుగులోకి బాగోతం మరో 320 మంది లెక్చరర్ల సర్టిఫికెట్లపై కొనసాగుతున్న విచారణ ఈ వ్యవహారంపై సీబీ-సీఐడీ విచారణకు జేఏసీ డిమాండ్ తెలంగాణలో నకిలీ విద్యార్హత సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన 35 మంది ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లను ఇంటర్మీడియట్ విద్యాశాఖ విధుల నుంచి తొలగించింది. వారు సమర్పించిన సర్టిఫికెట్లు నకిలీవని ధ్రువీకరణ కావడంతో ఈ కఠిన చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.వివరాల్లోకి వెళితే, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మొదట కాంట్రాక్టు లెక్చరర్లుగా పనిచేసిన వీరందరినీ 2023లో ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసింది. అయితే, వారి విద్యార్హత పత్రాలపై అనుమానాలు రావడంతో ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆ సర్టిఫికెట్లను సంబంధిత విశ్వవిద్యాలయాలకు వెరిఫికేషన్ కోసం పంపింది. పరిశీలన అనంతరం ఆ సర్టిఫికెట్లు నకిలీవని యూనివర్సిటీలు తేల్చి చెప్పాయి. దీంతో విద్యాశాఖ సదరు లెక్చరర్లకు షో-కాజ్ నోటీసులు జారీ చేసి, వారి వివరణ తీసుకున్న తర్వాత సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు ఇచ్చిందిఉద్యోగాలు కోల్పోయిన వారిలో రాజన్న-సిరిసిల్ల జిల్లా నుంచి ఆరుగురు ఉండగా, పెద్దపల్లి, సిద్దిపేట, సూర్యాపేట జిల్లాల నుంచి ముగ్గురు చొప్పున ఉన్నారు. భద్రాద్రి కొత్తగూడెం, కరీంనగర్, ఖమ్మం, నిర్మల్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల నుంచి ఇద్దరేసి లెక్చరర్లు ఉన్నారు. మరో ఎనిమిది జిల్లాల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఈ జాబితాలో ఉన్నారు.ఇదే తరహా ఆరోపణలపై గతంలో సుమారు 10 మంది లెక్చరర్లను తొలగించినట్లు సమాచారం. ప్రస్తుతం మరో 320 మంది లెక్చరర్ల సర్టిఫికెట్లను కూడా వెరిఫికేషన్ కోసం యూనివర్సిటీలకు పంపినట్లు అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఈ వ్యవహారంపై సీబీ-సీఐడీ, విజిలెన్స్ విచారణ జరిపించాలని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) చైర్మన్ డాక్టర్ పి. మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. గతంలో ఈ నకిలీ పత్రాలను పరిశీలించి, ధ్రువీకరించిన అధికారుల పాత్రపై కూడా విచారణ జరపాలని ఆయన కోరారు. మోసం రుజువైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ముచర్ల అంగన్‌వాడీ కేంద్రంలో గ్రోత్ మానిటరింగ్ డే



రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట/అక్టోబర్6(ప్రజా అక్షరం):
పోషణ మాసంలో భాగంగా లింగన్నపేట సెక్టార్ పరిధిలోని ముచర్ల అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం గ్రోత్ మానిటరింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా లోపపోషణతో బాధపడుతున్న పిల్లల బరువు,ఎత్తును మరోసారి పరిశీలించారు.అవసరమైన పిల్లలను కరీంనగర్‌లోని ఎన్‌ఆర్‌సీకి ఆర్‌బీఎస్‌కే వాహనం ద్వారా పంపించనున్నట్లు తల్లిదండ్రులకు తెలియజేసి, అందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించగా,గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు.కార్యక్రమంలో సర్పంచ్ నక్క ప్రశాంత్,స్పెషల్ ఆఫీసర్ హనుమంత నాయక్,ఎంపీడీవో రాజేందర్,ఎంపీవో శ్రీనివాస్,ఐసీడీఎస్ ఏసీడీపీవో ఉమారాణి,సీహెచ్‌వో రాజేందర్,సూపర్‌వైజర్ స్వరూప,వార్డు సభ్యులు,ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం,ఏఎన్‌ఎం,అంగన్‌వాడీ టీచర్లు అనిత,లక్ష్మి,సుకన్య,ఆశా కార్యకర్తలు,తల్లులు, గర్భిణులు,బాలింతలు,కిశోర బాలికలు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులపై 'ట్రూ-అప్' ఛార్జీల భారం - వచ్చే నెల నుంచి మరింత పెరగనున్న కరెంట్ బిల్లు



హైదరాబాద్ :తెలంగాణలో విద్యుత్ వినియోగదారుల నుంచి రూ.5,420.23 కోట్ల ట్రూ-అప్ ఛార్జీలను వసూలు చేసుకునేందుకు డిస్కంలకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్‌సీ) అనుమతినిచ్చింది. ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. 2022-23లో విద్యుత్ కొనుగోలుకు అదనంగా ఖర్చు చేసిన సొమ్ముకు 2023-24కు సంబంధించి ఏర్పడే రెవెన్యూ లోటును కలిపి ట్రూ-అప్ పేరుతో మొత్తం రూ.7,635.22 కోట్లను వినియోగదారుల నుంచి వసూలుకు అనుమతించాలని కోరుతూ 2025 నవంబర్ 10న ఎస్పీడీసీఎల్, ఎన్?పీడీసీఎల్? డిస్కంలు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలిలో పిటిషన్లు దాఖలు చేశాయి.పిటిషన్లపై బహిరంగ విచారణ చేపట్టిన ఈఆర్‌సీ ఇందులో వ్యవసాయానికి సంబంధించిన రూ.2,214.99 కోట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచే వసూలు చేసుకోవాలని డిస్కంలకు తెలిపింది. మిగిలిన రూ.5,420.23 కోట్లను వ్యవసాయేతర కనెక్షన్ల వినియోగదారుల నుంచి వసూలు చేసుకోవచ్చని తెలిపింది. కొత్తగా రైతు డిస్కం ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో ఈ పిటిషన్లను కొంతకాలం పెండింగ్ పెట్టాలని ప్రభుత్వం ఈఆర్‌సీకి గత మార్చిలో విజ్ఞప్తి చేసింది. దాంతో వీటిపై ఉత్తర్వులు జారీ చేయకుండా ఈఆర్‌సీ ఆపేసింది. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా తాజాగా మళ్లీ ఈఆర్?సీ ఆదేశాలు జారీ చేసింది.కరెంట్ కొనుగోలుకు వాటికి మించి ఖర్చైనా, రెవెన్యూ రాబడి అంచనాల కంటే తక్కువ వచ్చినా దాని లోటును భర్తీ చేసుకునే ప్రక్రియలో వసూలు చేసుకునే సొమ్మునే ట్రూ-అప్ అని అంటారు. ఇలా 2022-23లో విద్యుత్ కొనుగోలుకు అదనంగా చేసిన ఖర్చును, 2023-24 రెవెన్యూ లోటును కలిపి తెలంగాణలో ట్రూ-అప్ ఛార్జీల పేరుతో డిస్కంలు వసూలు చేస్తాయి. ప్రతి ఆర్థిక సంవత్సరంలో డిస్కంలు ఎంత కరెంటును కొనాలి వినియోగదారుల నుంచి ఎంత రెవెన్యూ (రాబడి) వస్తుందనే అంచనాలను తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి ప్రతి ఏడాది మార్చిలో ఆమోదించి తదుపరి ఉత్తర్వులను జారీ చేస్తుంది.ట్రూ-అప్ ఛార్జీలను వచ్చే నెల నుంచి జారీ చేసే కరెంటు బిల్లుల నుంచే ప్రారంభించాలని డిస్కంలను ఈఆర్?సీ ఆదేశించింది. 2022-23, 2023-24లలో ప్రతి కనెక్షన్‌కు ఎన్ని యూనిట్లు వాడారనేది అంశాన్ని పరిగణలోకి తీసుకుని పరిశీలించి, మొదటి నెల (నవంబరు) బిల్లులో యూనిట్‌కు 30 పైసలు, ఆ తర్వాత నెల నుంచి 50 పైసల చొప్పున ట్రూ అప్? ఛార్జీలు వసూలు చేయాలని స్పష్టం చేసింది. ఎస్పీడీసీఎల్ సంస్థ(డిస్కం) పరిధిలోని వినియోగదారుల నుంచి వచ్చే 29 నెలలపాటు ఎన్?పీడీసీఎల్? పరిధిలో రాబోయే 26 నెలలపాటు ఈ ట్రూ అప్? ఛార్జీలు వసూలు చేయాలని సూచించింది.

చేపల వేటకు వెళ్లి వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి

రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట0./అక్టోబర్6(ప్రజా అక్షరం):



చేపల వేటకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందిన ఘటన గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మల్లుపల్లి గ్రామానికి చెందిన కొమ్ము స్వామి (35),కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.చేపల వేటకు వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి ఈ నెల 5న ఉదయం ఇంటి నుంచి వెళ్లాడు.రాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామ శివారులో,పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీలభించలేదు.మంగళవారం ఉదయం నాగంపేట గ్రామానికి చెందిన నర్ర రాజిరెడ్డి తన వ్యవసాయ బావిలో ఓ వ్యక్తి మృతదేహం నీటిపై తేలుతూ ఉందని కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు.దీంతో స్వామి సోదరుడు రమేష్,కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని మృతదేహం స్వామిదేనని గుర్తించారు.మృతదేహాన్ని బావిలో నుంచి బయటకు తీశారు.చేపల వేటకు వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి నీటిలో మునిగి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్వామి మృతిపై తమకు ఎవరిపైనా అనుమానం లేదని పేర్కొన్నారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సీహెచ్. శ్రీకాంత్ తెలిపారు

జీహెచ్ఎంసీ కమిషనర్‌కు హైకోర్టు నోటీసులు.



హైదరాబాద్ :గాంధీ జయంతి నాడు మాంసం దుకాణాల మూసివేతపై వివాదం ఫిబ్రవరిలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించారని పిటిషనర్ ఆరోపణ కమిషనర్‌పై చర్యలు తీసుకుని, రూ.50,000 జరిమానా విధించాలని అభ్యర్థన గాంధీ జయంతి సందర్భంగా నగరంలో మాంసం దుకాణాలను మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినందుకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు తెలంగాణ హైకోర్టు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరిలో కోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా ప్రవర్తించారంటూ దాఖలైన పిటిషన్‌పై నిన్న విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ శ్రవణ్ కుమార్ ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చారు.తార్నాకకు చెందిన న్యాయ విద్యార్థి వడ్ల శ్రీకాంత్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. గతంలో ఇలాంటి ఉత్తర్వులపై శ్రీకాంత్ కోర్టును ఆశ్రయించగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో హైకోర్టు కీలక ఆదేశాలిచ్చింది. స్లాటర్‌హౌస్‌లు, మాంసం దుకాణాల మూసివేతకు సంబంధించిన ఏ ఉత్తర్వులైనా జీహెచ్ఎంసీ చట్టం-1955 నిబంధనలకు అనుగుణంగానే ఉండాలని స్పష్టం చేసిందని పిటిషనర్ తరపు న్యాయవాది విజయ్ గోపాల్ కోర్టుకు వివరించారు.అయితే, ఆ ఉత్తర్వులను పట్టించుకోకుండా అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా స్లాటర్‌హౌస్‌లు, రిటైల్ మాంసం, బీఫ్ దుకాణాలను మూసివేయాలని సెప్టెంబర్ 30న జీహెచ్ఎంసీ పత్రికా ప్రకటన విడుదల చేసిందని ఆయన వాదించారు. జీహెచ్ఎంసీ చట్టం ప్రకారం రూపొందించిన నిబంధనలను గెజిట్‌లో ప్రచురించకుండా ఈ నిర్ణయం తీసుకోవడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. మాంసం దుకాణాల మూసివేత వ్యాపారుల ప్రాథమిక హక్కులను (ఆర్టికల్ 19(1)(g)) ఉల్లంఘిస్తుందని తెలిపారు.కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ధిక్కరించిన కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని, ఆయనకు రూ.50,000 జరిమానా విధించాలని పిటిషన్‌లో కోరారు. వాదనలు విన్న న్యాయస్థానం, కమిషనర్‌కు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వచ్చేనెల 2వ తేదీకి వాయిదా వేసింది.

క్యూర్ ప్రాంతంలో ప్రకటనలకు ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు

హైదరాబాద్, అక్టోబర్ 6: ప్రాంతంలో తాత్కాలిక, హైపర్‌లోకల్ ప్రకటనలకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రతి వార్డుకు ఒక అడ్వర్టయిజ్‌మెంట్ నోడల్ ఆఫీసర్‌ను నియమించనున్నారు. తాత్కాలిక ప్రకటనలకు గరిష్ఠంగా 3 రోజులు మాత్రమే అనుమతి ఇవ్వనున్నారు. అలాగే హైపర్‌లోకల్ ప్రకటనలకు గరిష్ఠంగా 7 రోజులపాటు అనుమతి ఉండనుంది. అనుమతి లేకుండా ఏర్పాటు చేసే యాడ్స్‌ను వెంటనే తొలగించడంతో పాటు జరిమానా విధించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.పబ్లిక్ ప్రాపర్టీ, చెట్లు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లపై ప్రకటనలు ఏర్పాటు చేయడాన్ని ప్రభుత్వం నిషేధించింది. అదేవిధంగా ట్రాఫిక్, పాదచారుల మార్గాలు, సిగ్నల్స్, జంక్షన్‌లకు ఆటంకం కలిగించేలా యాడ్స్ పెట్టరాదని ఆదేశించింది. కొత్త మార్గదర్శకాల అమలు బాధ్యతలను జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎమ్ఎమ్‌సీ కమిషనర్లకు తెలంగాణ ప్రభుత్వం అప్పగించింది.



మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం యువత ముందుకు రావాలి: గవర్నర్



మెదక్ జిల్లా, అక్టోబరు 6:
మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం యువత ముందుకు రావాలని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాపిలుపునిచ్చారు. మెదక్ జిల్లా రామాయంపేటలో గవర్నర్ శుక్లా (మంగళవారం) పర్యటించారు. మెదక్ - సిద్దిపేట నేషనల్ హైవే 765 ణ+ వెంట జీడిమామిడి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. 45 కిలోమీటర్ల మేర జీడి మొక్కలు చీనా× నాటనుంది.నేషనల్ హైవే 765పై రామాయంపేట నుంచి సిద్దిపేట వరకు జీడీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం అనుకుంటే ఏదైనా సాధించి తీరుతుందని తెలిపారు. గతంలో గ్రామాల్లో తుపాకుల గర్జనలు ఉండేవని చెప్పుకొచ్చారు. అలాంటి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలకు విముక్తి కల్పించామని వెల్లడించారు. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. అందరం కలిసికట్టుగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని గవర్నర్ పేర్కొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి కుటుంబంపై ఆరోపణలు



హైదరాబాద్ :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబంపై ఆరోపణలు చేస్తూ వివాదాస్పద బ్యానర్లు ఏర్పాటు చేసిన కేసులో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నేత, ఆ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌ను గోపాలపురం పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్‌లోని మెడికవర్ ఆసుపత్రి వద్ద అభ్యంతరకర రీతిలో బ్యానర్లు ప్రదర్శించారన్న అభియోగంపై ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించిన వివరాల ప్రకారం, మెడికవర్ ఆసుపత్రికి సంబంధించి రూ. 13,200 కోట్ల మేర ఆర్థిక లావాదేవీలు జరిగాయని ఆరోపిస్తూ క్రిశాంక్ తన అనుచరులతో కలిసి ఆసుపత్రి వెలుపల బ్యానర్లు ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ముఖ్యమంత్రి చిత్రపటాన్ని ఉపయోగిస్తూ, ఆయనకు అభినందనలు తెలుపుతున్నట్లుగా వ్యంగ్యంగా వీటిని రూపొందించారు. దీనిపై కాంగ్రెస్ నాయకుడు మెట్టు సాయి కుమార్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్), సైబర్ క్రైమ్ విభాగాలకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు అక్టోబర్ 5న హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో క్రిశాంక్, 'వీ= మీడియా తెలంగాణ" ప్రతినిధులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్లు 353(2), 352 కింద కేసులు నమోదయ్యాయి.క్రిశాంక్ ఈ వ్యవహారంపై స్పందిస్తూ, వివాదాస్పద లావాదేవీల ద్వారా నల్లధనాన్ని తెల్లధనంగా మార్చుకున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కుటుంబానికి చెందిన వ్యాపార ఆస్తులు, ఆర్థిక లావాదేవీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)తో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే కేసులో గతంలో బీఆర్ఎస్ నాయకులు సాయికిరణ్, వినీత్‌లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు.క్రిశాంక్ అరెస్టును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి అవినీతిని ప్రశ్నించినందుకే కక్షపూరితంగా క్రిశాంక్‌ను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందని, ప్రభుత్వ వైఫల్యాలను నిరంతరం ఎండగడుతూనే ఉంటామని ఆయన సోషల్ మీడియా వేదికగా స్పష్టం చేశారు.మరోవైపు బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని ప్రభుత్వం, కాంగ్రెస్ నేతలు కొట్టిపారేశారు. ముఖ్యమంత్రి కుటుంబానికి మెడికవర్ ఆసుపత్రితో ఎటువంటి వ్యాపార సంబంధాలు లేవని తెలంగాణ ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. తాజా అరెస్టు పరిణామాలతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శలు మరింత ముదిరాయి.